# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

పత్రికా ప్రకటన తేది.19-12-2017.

## <u>చదువులో ప్రతిభ చూపిన 66 మంది పోలీస్ సిబ్బంది పిల్లలకు పురస్కారాలు</u>

సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం అనేక సవాళ్ళు మరియు ఒత్తిడిలను సమర్ధవంతంగా ఎదుర్కొంటూ నిరంతరం ప్రజల నడుమ విధులు నిర్వహిస్తూ సేవలందించి కృషి చేస్తున్న పోలీస్ కుటుంబాల సంక్షేమం కోసం విజయవాడ నగర పోలీస్ శాఖ పలు సంక్షేమ కార్యక్రమాలు మరియు చర్యలు చేపట్టడం జరుగుతోంది.

ఈ నేపథ్యంలో కృషి, దీక్ష మరియు పట్టుదలతో చదువులో ప్రతిభ కనబరచి 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన మొత్తం 66 మంది పోలీస్ సిబ్బంది పిల్లలకు ప్రోత్సాహాన్ని అందించాలనే ఉద్ధేశ్యంతో ది. 19.12.2017న జ్యోతి కన్వెషన్ నందు **"మా ఆణిముత్యాలు"** పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో 10వ తరగతి పరీక్షలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన 36 మందికి పిల్లలకు మరియు ఇంటర్మీడియట్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన 30 మంది పోలీస్ సిబ్బంది పిల్లలకు విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారు మరియు ఇతర పోలీస్ అధికారుల చేతుల మీదుగా ప్రశంసా పత్రం మరియు బహుమతి పురస్కారాన్ని అందించి ప్రోత్సహించి, రాబోయే రోజుల్లో మంచి అవకాశాలు ఉన్నాయని, ఈ నేపథ్యంలో ఉత్తమ ప్రమాణాలు మరియు ఉన్నత విలువలతో వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. అలాగే తమ పిల్లలపై శ్రద్ధ వహించి బాధ్యతగా వారిని చదివించేందుకు తమ వంతు కృషి చేసి ప్రోత్సహించిన వారి తల్లి దండ్రులను హృదయపూర్వకంగా అభినందించడం జరిగింది.

<u>ప్రత్యేక కార్యక్రమాలు :</u>

ఈ సందర్భంగా సిటీ స్పెషల్ బ్రాంచ్‌లో హెడ్‌కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీ సాయికుమార్ వివిధ వస్తువులతో చేసిన మ్యాజిక్ ప్రదర్శన అలాగే శ్రీ సాయికుమార్ న్యాయవాది వేశధారణలో సమాజంలో మనిషిపై మనస్సు యొక్క ప్రభావం, చుట్టు ప్రక్కల ఉన్న పరిస్థితుల గురించి ఉన్న సినీ డైలాగులను అనుకరిస్తూ ప్రదర్శించిన నటన ఆహుతులను ఆకట్టుకుంది. అలాగే సాధరణ జ్ఞానం, గణితం తదితర విషయాల్లో ఇంటర్నెట్‌పై ఆధారపడి చెబుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో, ఇందుకు బిన్నంగా 7 సం॥ల చిన్నారి హాసిని విజ్ఞానం మరియు గణితానికి సంబంధించిన వివిధ అంశాలను అవలీలగా చెప్పి అబ్బురపరిచే జ్ఞాపక శక్తితో ప్రతిభ ప్రదర్శించి, ప్రతి ఒక్కరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. ఈ సందర్భంగా చిన్నారి హాసినిని పోలీస్ కమీషనర్ గారు అభినందించారు.

విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ బి.వి.రమణకుమార్ ఐపిఎస్, లా & ఆర్డర్ – 2 డిసిపి శ్రీ టి.కాంతి రాణ ఐపిఎస్, లా & ఆర్డర్ –1 డిసిపి శ్రీ డా॥గజరావు భూపాల్ ఐపిఎస్, అడ్మిన్ డిసిపి శ్రీ జె.బ్రహ్మారెడ్డి ఐపిఎస్, మరియు విజయవాడ నగరంలో విధులు నిర్వహిస్తున్న ఏడిసిపిలు, ఏసిపిలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది మరియు వారి కుటుంబాలు పాల్గొన్న ఈ కార్యక్రమానికి సిటీ స్పెషల్ బ్రాంచ్ ఏసిపి శ్రీ ఎస్.రమేష్ బాబు సభాధ్యక్షులుగా వ్యవహరించారు.

-- xx --